



జిల్లా ఓటర్లు @ 14,06,785

- ఓటర్ల తుది జాబితాను విడుదల చేసిన కలెక్టర్
- జిల్లాలో 14,06,785 మంది ఓటర్లు
- పురుష ఓటర్లు 6 లక్షల 64 వేల 238
- మహిళా ఓటర్లు 7లక్షల 42వేల 475
- ఇతరులు 72 మంది ఓటర్లు
- అన్ని నియోజకవర్గాల్లో మహిళలదే పైచేయి

మహిళా ఓటర్లే అధికం



నిజామాబాద్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లా ఓటరు తుదిజాబితా విడుదలైంది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నేతల సమక్షంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు జాబితాను విడుదల చేశారు. జిల్లాలో పురుషుల ఓటర్లకంటే మహిళా ఓటర్లే అత్యధికంగా ఉన్నారు. అన్ని నియోజకవర్గాల పరిధిలో మహిళా ఓటర్లదే పైచేయిగా ఉంది. ఈ జాబితాకు అనుగుణంగానే వచ్చే పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వరకు నమోదయ్యే వాటిని కూడా నియోజకవర్గాల వారీగా ఈ జాబితాలో సప్లిమెంటరీగా కలపనున్నారు.

నియోజకవర్గాల వారీగా ఓటరు జాబితా

జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఓటరు జాబితాను ప్రకటించారు. గతనెల 22వరకు వచ్చిన ఫిర్యాదులను పూర్తిచేసి ఈ జాబితాను ప్రకటించారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలో 1549 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటి పరిధిలో 14లక్షల 6 వేల 785 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళా ఓటర్లు 7 లక్షల 42 వేల 475 మంది ఉండగా, పురుష ఓటర్లు 6 లక్షల 64 వేల 238 మంది ఉండగా ఇతరులు 72 మంది ఉన్నారు. జిల్లాలో ప్రకటించిన ఓటరు తుది జాబితా ప్రకారం మహిళా ఓటర్లే అత్యధికంగా ఉన్నారు. అన్ని నియోజకవర్గాల పరిధిలో మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు.

జిల్లాలోని ఆర్మూర్ నియోజకవర్గంలో 217 పోలింగ్ కేంద్రాలు ఉండగా మొత్తం ఓటర్లు 2 లక్షల 10 వేల 734 మంది ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 98 వేల 116మంది ఉండగా, మహిళా ఓటర్లు లక్షా 12 వేల 612 మంది ఉన్నారు. వీరితో పాటు ఇతరులు ఆరుగురున్నారు. బోధన్ నియోజకవర్గంలో 246 పోలింగ్ కేంద్రాలు ఉండగా మొత్తం ఓటర్లు 2 లక్షల 21 వేల 314 మం ది ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు లక్షా 5 వేల 609 మంది ఉండగా, మహిళా ఓటర్లు లక్షా 15 వేల 701 మంది ఉన్నారు. ఇతరులు నలుగురున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో 258 పోలింగ్ కేంద్రాలు ఉండగా లక్షా 95 వేల 694 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 93 వేల 266 మంది ఉండగా, మహిళా ఓటర్లు లక్షా 2 వేల 415 మంది ఉండగా ఇతరులు 13మంది ఉన్నారు.

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 289 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2 లక్షల 99 వేల 647 మం ది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు లక్షా 44 వేల 645 మంది ఉండగా, మహిళా ఓటర్లు లక్షా 54 వేల 961 మంది ఉండగా ఇతరులు 41 మంది ఉన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 293 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2 లక్షల 54 వేల 136 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు లక్షా 18 వేల 607 మంది ఉండగా, మహిళా ఓటర్లు లక్షా 35 వేల 523 మంది ఉండగా ఇతరులు ఆరుగురున్నారు. బాల్కొండ నియోజక వర్గంలో 246 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2లక్షల 25 వేల 260 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు లక్షా 3వేల 995 మంది ఉండగా, మహి ళా ఓటర్లు లక్షా 21వేల 263 మంది ఉండగా ఇతరులు ఇద్దరున్నారు. ఈ ఓటర్లలో ఎన్ఆర్ ఐలు 85 మంది ఉ న్నారు. ఇందులో మహిళలు 9 మంది ఉండగా 76 మంది పురుష ఓట ర్లు ఉన్నారు.

త్వరలో ఎన్నికల షెడ్యూల్

జిల్లాలో ఈ ఓటరు జాబితా ద్వారా నే పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయిలో ఈ జాబితాను విడు దల చేశారు. ఈ నెలలోనే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుండడం వల్ల ఈ జాబితాను ముందస్తుగా విడుదల చేశారు. కొత్త ఓటర్లు నమోదైన వారి నియోజకవర్గాలను బట్టి సప్లిమెంటరీ జాబితాను నోటిఫికేషన్ వరకు విడుదల చేయనున్నారు. ఆయా నియోజకవర్గాల వారీగా దరఖాస్తులను పరిశీలించిన మీదట గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతల సమక్షంలోనే కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఈ జాబితాను విడుదల చేశారు.

జిల్లాలో జనాభాలో ఎక్కువగా ఉన్న మహిళలు ఓటర్లలో కూడా వారే ఉన్నారు. ఇతర జిల్లాల కంటే ఈ జిల్లాలోనే ఎక్కువ సంఖ్యలో మహిళా ఓటర్లు ఉన్నారు. కొన్ని జిల్లాల్లో వీరి లింగ నిష్పత్తి పురుష ఓటర్ల కంటే తక్కువగా ఉండగా జిల్లాలో మాత్రం ఎక్కువగా ఉంది. పార్లమెంట్ పరిధిలో కూడా వీరే ఎక్కువగా ఉన్నారు. ఓటరు జాబితా విడుదల కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కృష్ణవేణి, ఎన్నికల విభాగం అధికారులు పవన్, సంతోష్, సాత్విక్, విజయేందర్‌తో పాటు రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.



ఈవీఎం బాక్స్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్, రాజకీయ పార్టీల నాయకులు

బాలుడి కిడ్నాప్‌కు యత్నం!

- చాక్లెట్ ఇస్తామని ఓమినీ వ్యాన్‌లో నుంచి దిగి విద్యార్థి నాగరాజును పిలిచిన కిడ్నాపర్లు
- అప్రమత్తమై పరుగులు తీసి ఇంటికి వెళ్లిన బాలుడు

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 8: జిల్లాలోని పలుప్రాంతాల్లో కిడ్నాపర్లు చిన్న పిల్లలను టార్గెట్ చేసి కిడ్నాప్‌కు యత్నిస్తున్నారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. మండలంలోని అర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుకోవడానికి వెళ్తున్న విద్యార్థి నాగరాజును కొందరు కిడ్నాప్ చేసేందుకు యత్నించారు. విద్యార్థి నాగ రాజు కథనం ప్రకారం.. గురువారం ఉదయం తాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకోవడానికి వెళ్తుండగా పాత ఓమిని వ్యాన్ వాహనం జాతీయ రహదారిపై పాఠశాల పక్కకు నిలిపారన్నారు. అక్కడి నుంచి కిడ్నాపర్‌లు చాకెట్లు ఇస్తామని పిలిచారని.. నేను వెళ్లలేదని మరో వ్యక్తి దిగి తన వద్దకు వస్తుండగా తాను అప్రమత్తమై పురుగులు తీసి ఇంటికి వెళ్లానని చెప్పాడు. అనంతరం ఈ విషయాన్ని తమ తల్లిదండ్రులకు వివరించానన్నారు. కిడ్నాపర్‌లు ఆడ వేషంలో ఉన్నారని, దీంతో భయపడి ఇంటికి వెళ్లానన్నారు. కిడ్నాపర్లను పట్టుకునేందుకు గ్రామస్థులు తరలిరాగా వారు పరారయ్యారు. విషయం తెలుసుకున్న ఎస్సై సీహెచ్. తిరుపతి, పోలీసులు పాఠశాలకు వెళ్లి విద్యార్థి నాగరాజును వివరాలు అడిగితెలుసుకున్నారు. ఉదయం, సాయంత్రం పాఠశాల ప్రాంతంలో అధికారులు నిఘా ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



కిడ్నాపర్‌ల నుంచి తప్పించుకున్న బాలుడు నాగరాజు

అనుమానాస్పదంగా మహిళల సంచారం

- ప్రశ్నించిన స్థానికులు.. పొంతనలేని సమాధానాలు చెప్పడంతో పోలీసులకు అప్పగించిన గ్రామస్థులు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 8: మండలంలోని మిట్టపల్లి గ్రామంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు మహిళలను స్థానికులు పట్టుకొని ప్రశ్నించడంతో డొంక తిరుగుడు సమాధానాలు ఇస్తుండటంతో చిన్నారుల కిడ్నాప్ కోసం వచ్చారని అనుమానంతో పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్థులు నిలదీశారు. పట్టుబడిన మహిళలు పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో పోలీసులకు ఫిర్యాదు చేసి అప్పగించారు. మహిళల వివరాలను సేకరిస్తున్నామని ఎస్సై తెలిపారు.



మిట్టపల్లిలో చిన్నారుల కిడ్నాప్‌కు వచ్చారని మహిళలను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు



పసుపు.. పసిడి అయ్యేనా?

- జిల్లా వ్యవసాయ మార్కెట్‌కు కొత్త పసుపు
- అంతర్జాతీయంగా పసుపునకు పెరిగిన డిమాండ్
- గత కొన్నేళ్లుగా ధరలు లేక జిల్లాలో తగ్గిన సాగు
- డిమాండ్ ఉన్నా అత్యధిక ధరలు పెట్టని వ్యాపారులు

నిజామాబాద్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పసుపునకు డిమాండ్ ఉన్నా ధర అనుకున్న విధంగా రావడం లేదు. మార్కెట్‌కు పసుపు తీసుకువస్తే కొద్దిమందే రైతుల పసుపునకు అత్యధిక ధర పెడుతున్నారు. మిగతా రైతుల పసుపుకు మోడల్ రేట్‌కు అనుగుణంగానే కొనుగోలు చేస్తున్నారు. నాణ్యమైన పసుపు తెచ్చినా వ్యాపారులు సిండికేట్ కావడం వల్ల డిమాండ్‌కు అనుగుణంగా ధర రావడం లేదు. నిజామాబాద్ మార్కెట్‌లో ఆరేళ్ల క్రితం ఈనామ్ ప్రారంభించినా ఇతర మార్కెట్‌లతో అనుసంధానం లేకపోవడం వల్ల వ్యాపారులు రావడం లేదు. ఇక్కడి వ్యాపారులే కొనుగోలు చేయడం వల్ల రైతులు ధరలు, డిమాండ్ ఉన్నా నష్టపోతున్నారు.

నైజాం కాలం నుంచి సాగు

జిల్లాలో నైజాం కాలం నుంచి పసుపు సాగు చేస్తున్నారు. అన్ని రకాల కష్టాలను తట్టుకుని మూడు తరాలుగా రైతులు పసుపు సాగును వదలడం లేదు. ధరల హెచ్చు తగ్గులు ఉన్నా ఇతర పంటలతో పాటు ఈ పంటను వేస్తున్నారు. కొన్నేళ్లుగా ధరలు తగ్గడం, పసుపు పెట్టుబడికి అనుగుణంగా ధర రాకపోవడం వల్ల గిట్టుబాటు కాకపోవడంతో కొంతమేర సాగు తగ్గించుకొని ఇతర పంటలకు మారుతున్నారు. జిల్లాలో ఐదేళ్లక్రితం వరకు 45వేల నుంచి 50వేల ఎకరాల్లో పసుపు సాగు అయ్యేది. ధరల ప్రభావం వల్ల గిట్టుబాటు కాక ఈ ఏడాది 19వేల ఎకరాల్లోనే సాగుచేశారు. ధరల తగ్గుదలతోపాటు తెగుళ్లు ఎక్కువగా రావడం, దిగుబడి కూడా తగ్గిపోవడం వల్ల పంట విస్తీర్ణాన్ని రైతులు తగ్గించుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది పసుపు బోర్డు ప్రకటించినా ఇంకా ఏర్పాటు చేయలేదు.

ఐదు నెలలుగా పెరుగుతున్న ధరలు

ఈ ఏడాది జాతీయ అంతర్జాతీయ మార్కెట్‌లో పసుపునకు డిమాండ్ పెరిగింది. గడిచిన ఐదు నెలలుగా పసుపు ధరలు పెరుగుతున్నాయి. ఈ యేడాది ధరలు పెరుగుతున్నా పంటల విస్తీర్ణం భారీగా తగ్గింది. దిగుబడి కూడా రావడం లేదు. గతంలో ఎకరాకు 20నుంచి 30 క్వింటాళ్ల వరకు పసుపు రాగా ఈ సంవత్సరం మాత్రం ఎక్కువ మంది రైతులకు 15క్వింటాళ్ల వరకు కూడా రావడం లేదు. పెట్టుబడి పెరగడం, దిగుబడి తగ్గడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పసుపు చేతికి వస్తుండడంతో రైతులు కొత్త పసుపును గడిచిన నెలరోజులుగా నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఈ మార్కెట్‌లో ప్రస్తుతం పసుపు క్వింటా రూ.7500 నుంచి 13వేల మధ్య అమ్మకాలు జరుగుతున్నాయి. సరాసరి మోడల్ రేట్ 10వేల నుంచి 11వేల మధ్యలో వస్తుంది. ఎక్కువమంది రైతులకు క్వింటా రూ.9వేల నుంచి 11వేల మధ్యనే ఎక్కువగా పసుపు అమ్మకాలు జరుగుతున్నాయి. మార్కెట్‌కు ప్రతిరోజూ నాలుగువేల క్వింటాళ్ల వరకు పసుపు తీసుకువస్తున్నా వీటిలో 50నుంచి 100క్వింటాళ్ల వరకే వ్యాపారులు 12నుంచి 13వేల మధ్యలో కొనుగోలు చేస్తున్నారు. మిగతా రైతుల్లో పసుపు నాణ్యమైనది తీసుకువచ్చినా ధరల మాత్రం రావడం లేదు. డిమాండ్ ఉన్నా కొద్దిమంది రైతులకే ఎక్కువ ధర పెడుతు మిగతా రైతుల పసుపును క్వింటాలు 9వేల నుంచి 11వేల మధ్యన కొనుగోలు చేస్తున్నారు. జిల్లాతో పాటు నిర్మల్, జగిత్యాల, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన రైతులు కూడా ఈ మార్కెట్‌కే పసుపును తీసుకువస్తున్నారు.

> **సాగు తగ్గింది.. ధర వచ్చేలా చూడాలి..**
> **: లోక దేవన్న, నూత్‌పల్లి రైతు**
>
> ఈ ఏడు సాగు తగ్గింది, వేసిన పంటకు తెగుళ్లు రావడం వల్ల దిగుబడి తగ్గింది. మార్కెట్‌లో డిమాండ్ ఉన్నా రేటు పెంచడం లేదు. ప్రభుత్వం పట్టించుకుని రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా చూడాలి. రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలి.
>
> **మార్కెట్‌లో అన్ని ఏర్పాట్లు చేశాం..**
> **: వెంకటేశం, కార్యదర్శి**
>
> నిజామాబాద్ మార్కెట్‌లో పసుపు అమ్మకాల కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. నిత్యం ధరలను పరిశీలిస్తున్నాం. రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తున్నాం. ఏరోజు అమ్మకాలు ఆరోజు జరిగే విధంగా చూస్తున్నాం.

వ్యాపారుల సిండికేట్

పసుపు డిమాండ్ ఉన్నా వ్యాపారులు సిండికేట్ కా వడం వల్ల ధర పెట్టడం లేదు. డిమాండ్ ఉండడం వల్ల కొంత మంది వ్యాపారులు మార్కెట్‌తో పాటు గ్రామాల్లోకి వెళ్లి రైతుల వద్దనే నేరుగా పసుపు కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్‌లో ఈనామ్‌ను ప్రవేశ పెట్టినా కొనుగోళ్లను కేవలం ఆన్‌లైన్‌లో చేస్తున్నారు. ధరను పసుపును పరిశీలించి ఆన్ లైన్‌లో కోట్ చేస్తున్నారు. ఎక్కువ ధర నిర్ణయించిన వ్యాపారులకు రైతులు అమ్మకాలు చేస్తున్నారు. నిజామాబాద్ మార్కెట్‌లో ఈనామ్‌ను ప్రవేశ పెట్టినా ఫలితం మాత్రం లేదు. ఈ మార్కెట్‌ను ఇతర మార్కెట్లతో, ఇతర రాష్ట్రాల మార్కెట్లతో అనుసంధానం చేయకపోవడం వల్ల ఇక్కడి క్రయ విక్రయాలను అక్కడి వ్యాపారులు పరిశీలించే అవకాశం లేకుండా పోయింది. కొంతమంది రైతులు మహారాష్ట్రలోని సాంగ్లీ మార్కెట్‌కు తీసుకువెళ్తే వారికి క్వింటాలు 13వేల నుంచి 15వేల మధ్య ధర వస్తుంది. ఈమార్కెట్‌లో వ్యాపారులు అందరు కలిసి నిర్ణయించడం వల్ల ధర పెరగడం లేదు. ఏటా మార్కెట్‌కు 12లక్షల క్వింటాళ్ల నుంచి 15లక్షల క్వింటాళ్ల వరకు పసుపు వచ్చేది. ఈసారి విస్తీర్ణం, దిగుబడి తగ్గడం వల్ల 7లక్షల నుంచి 9లక్షల క్వింటాళ్ల వరకే మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. నిజామాబాద్ మార్కెట్‌లోనూ 11వేలకు మించి కొనుగోలు చేసే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.



గ్రాండ్ పెళ్లిళ్లు

- జిల్లాలో జోరుగా పెళ్లి సందడి
- మాఘ మాసంలో ముహూర్తాలు
- కిటకిటలాడుతున్న ఫంక్షన్ హాళ్లు
- ఈ నెల 11 నుంచి మాఘమాసం

బోధన్ రూరల్, ఫిబ్రవరి 8: ఎప్పుడెప్పుడా.. అని ఎదురు చూసే శుభ ఘడియలు రానే వచ్చేశాయి. మాఘమాసం రాకతో ఊరు.. వాడల్లో సందడి నెలకింది. జిల్లా వ్యాప్తంగా పెళ్లి బాజాలు మోగనున్నాయి. మాఘమాసం 11వ తేదీ నుంచి ప్రారంభం కానుండడంతో పెళ్లిళ్లకు మంచి ముహూర్తాలు ఉన్నాయని వేద పండితులు పేర్కొంటున్నారు. ఈ నెల 13, 14, 17, 18, 24, 28, 29, మార్చిలో 2, 3, 15, 17, 20, 22, 24, 25, 27, 28, 30వ తేదీల్లో పెళ్లి ముహూర్తాలు పుష్కలంగా ఉన్నాయని వేద పండితులు గణేష్ మహరాజ్ పేర్కొంటున్నారు. మాఘ మాసం శుభ సూచకం కావడంతో మాఘమాసంలోనే పెళ్లిళ్లు జర పడానికి ఇరు కుటుంబాల తల్లిదండ్రులు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. ముహూర్తాలతో మొదలైన పెళ్లి సందడి పెళ్లి కార్డుల నుంచి పెళ్లి అయి అత్తారింటికి సాగనంపే వరకు హరిబరిగా పెళ్లి కార్యక్రమాలు జోరందుకోనున్నాయి. నూతన వధూవరులకు వివాహ దుస్తుల కోసం వస్త్ర దుకాణాల్లో కొనుగోలు చేయడంలో ఇరు కుటుంబాల పెద్దలు నిమగ్నమవుతున్నారు. ఫంక్షన్ హాల్స్‌ను ముందుగానే బుకింగ్ చేసుకుంటున్నారు. వస్త్రదుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. పెళ్లి సామగ్రి కొనుగోలుదారులతో మార్కెట్లు సందడిగా మారాయి. కల్యాణ మండపాలకు, డెకొరేషన్, వీడియోగ్రఫీ, కిరాయి వాహనాలు, వంట వారికి డిమాండ్ ఏర్పడింది. కాగా, బట్టలు, బంగారంతో పాటు బాజాభజంత్రీల ధరలు పెరిగిపోయాయని తల్లిదండ్రులు వాపోతున్నారు.

> **ఫంక్షన్ హాల్ అడ్వాన్స్ బుకింగ్..**
>
> 
>
> **● ఎజాజ్ అహ్మద్, ఏఆర్ గార్డెన్, మేనేజర్, బోధన్**
>
> మాఘమాసం పెళ్లిళ్లతో బోధన్‌లోని ఫంక్షన్ హాల్స్ అన్ని బిజీబిజీగా మారాయి. పట్టణంలోని ఫంక్షన్ హాల్స్‌లను పెళ్లి వారు ముహూర్తాలు చూసుకుని ఫంక్షన్ హాల్స్‌ను అడ్వాన్స్ బుక్ చేసుకుంటున్నారు.

> **మాఘమాసంలో పెళ్లి ముహూర్తాలు..**
>
> 
>
> **● గణేష్ మహరాజ్, శివాలయ ప్రధానార్చకులు**
>
> మాఘమాసంలో పెళ్లి ముహూర్తాలు బ్రహ్మాండంగా ఉన్నాయి. నూతన వధూ వరులకు, ఇరు కుటుంబాలకు సకల శుభాలు కలుగుతాయి. తదుపరి ముహూర్తాలు ఉగాది పర్వదినము నూతన పంచాంగంలో వివా ముహూర్తాలు చూసి చెప్పాల్సి ఉంటుంది.





కొనసాగుతున్న ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ ప్రక్రియ

నిజామాబాద్‌అర్బన్, ఫిబ్రవరి 8: జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోని ఈవీఎం గోదాంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్‌లెవెల్ చెకింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. గురువారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఈవీఎం గోదాంలను రాజకీయ పార్టీల ప్రతినిధులతో చెకింగ్ ప్రక్రియను పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్‌ల పనితీరు పరిశీలన కోసం ఈసీఐఎల్ ఇంజనీర్లు నిర్వహిస్తున్న ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.





గురువారం జరిగిన రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు హాజరైన బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత

నెంబర్ ప్లేట్ లేని బైక్‌లు సీజ్

● వాహనదారులకు కౌన్సిలింగ్

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 8: నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డిచ్‌పల్లి సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో గురువారం నెంబర్‌ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించినట్లు ఎస్సై సీహెచ్.తిరుపతి తెలిపారు. ఈస్పెషల్‌డ్రైవ్‌లో నెంబర్‌ప్లేట్‌లేని తొమ్మిది బైకులను సీజ్ చేసి వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం నెంబర్‌ప్లేట్‌లను బిగించి వారికి పంపినట్లు చెప్పారు. నెంబర్‌ప్లేట్‌లు లేని వాహనాలను చైన్‌స్నాచింగ్, దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడుతున్నారని వాహనదారులు నిబంధనలను పాటించాలని, హెల్మట్‌లు తప్పనిసరిగా ధరించాలని సూచించారు.

'డీసీసీబీ చైర్మన్ తీరు మార్చుకోవాలి'

కోటగిరి, ఫిబ్రవరి8: డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఎంపీటీసీ కొట్టం మనోహర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకుని బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన తర్వాత కార్యకర్తలకు అండగా ఉంటామని చెప్పడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షాహీద్, గంగాధర్ దేశాయ్, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగించుకోవాలి

మోపాల్, ఫిబ్రవరి 8: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంటర్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి బి.ధర్మనాయక్ అన్నారు. గురువారం బోర్గాం(పి), పాంగ్రా గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వంద శాతం లబ్ధిదారులకు అందించాలని లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులైన సంక్షేమ పథకాలను లబ్ధిపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం.నాగశ్రీనివాస్,కార్పోరేటర్ సౌజన్య, బీజేవైఎం. జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, బ్యాంకు మేనేజర్, వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ధర్మానాయక్

రైతులకు కొనుగోలు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి



మందులను పరిశీలిస్తున్న అధికారులు

నందిపేట, ఫిబ్రవరి8: రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, పురుగుల మందులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వాజీద్‌హస్సేన్ డీలర్లకు ఆదేశించారు. గురువారం నందిపేట మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలు, పురుగు మందుల షాపులను ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, భౌతిక నిల్వల రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం ఏరువుల జాబితా ధృవీకరణ యాప్ ద్వారా నమోదు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ జిల్లా అధికారి వాజిద్‌హస్సేన్ మాట్లాడుతూ రైతులకు తప్పని సరిగా రశీదులు ఇవ్వాలని ఇస్తూ ఎరువులు, పురుగు మందుల ధరల పట్టికను అందరికీ కనిపించే విధంగా పెట్టుకోవాలని సూచించారు. అంతే కాకుండా స్టాకు వివరాలను సైతం రైతులకు కనిపించే విధంగా ఉండాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం డీలర్లకు పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి జ్యోత్స్న భవాని, మండల వ్యవసాయ విస్తరణ అధి కారులు దుంప విజయ్, గంగాధర్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

సిరికొండ, ఫిబ్రవరి 8: వరంగల్ జిల్లా ధర్మసాగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడల పోటీలకు ఇద్దరు చీమన్‌పల్లి హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు నవీన్ తెలిపారు. చీమన్‌పల్లి హైస్కూల్‌కు చెందిన మాలవత్ నితిన్, బూక్య రాహుల్ ఆర్మూర్‌లో జరిగిన జిల్లా జట్టు ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచారని తెలిపారు. జిల్లా జట్టు సెలెక్షన్ సభ్యులు ప్రతిభ చూ పిన రాహుల్, నితిన్‌ను జిల్లా జట్టుకు ఎంపికయ్యారని చెప్పారు. ఈనెల 10, 11న వరంగల్ జిల్లా ధర్మసాగర్ పాఠశాల మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో వీరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని పీఈటీ నవీన్ తెలిపారు. ఎంపికైయిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయలు అభినందించారు.

మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో అందించాలి

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి8:పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో వండి విద్యార్థులకు వడ్డించాలని గ్రామ ప్రత్యేక అధికారిణి, వ్యవసాయాధికారిణి దేవిక సూచించారు. గురువారం మండలంలోని అర్గుల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆమె అధికారులతో కలిసి తనిఖీ చేశారు. విద్యార్థులకు సరిపోయేంత కూర, అన్నం నాణ్యతతో వండి వడ్డించాలన్నారు. ఆమె వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సుజాత, పంచాయతీకార్యదర్శి, ఫీల్డ్‌అసిస్టెంట్ ఉపాధ్యాయులు ఉన్నారు.

టీఎస్‌పీఎస్‌సీ సభ్యురాలికి సన్మానం

ఆర్మూర్‌టౌన్ , ఫిబ్రవరి8: ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యురాలిగా నియమితులైన పల్వాయి రజనీని గురువారం మాజీ జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గోర్త రాజేందర్ సన్మానించారు. హైదరాబాద్‌లో పల్వాయి రజనీని కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వంలో యువకులకు ఉద్యోగాలు లభిస్తాయని ఆశభావం ఆయన వ్యక్తం చేశారు.

నేడు చిలుకల చిన్నమ్మ జాతర

ముప్కాల్, ఫిబ్రవరి8: బాల్కొండ మండలం శ్రీరాంపూర్ గ్రామంలో శుక్రవారం జరిగే చిలుకల చిన్నమ్మ జాతర ఉత్సవాల నిర్వహణ కోసం ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.. ఉత్సవాలు నిర్వహించేందుకు గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్టు వారు పేర్కొన్నారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, తీర్థప్రసాదాల వితరణ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీలకు అర్గుల్ విద్యార్థి ఎంపిక

జక్రాన్‌పల్లి,ఫిబ్రవరి8: రాష్ట్రస్థాయి షాట్‌పుట్ అండర్-12 విభాగం పోటీలకు మండలంలోని అర్గుల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్.ప్రణీత్‌రాజ్ ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.సుజాత తెలిపారు. హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీలో విద్యార్థి పాల్గొంటారని ఆమె తెలిపారు. జిల్లా కేంద్రంలోని రాజారాం స్టేడియంలో బుధవారం జరిగిన జిల్లాస్థాయి అసోసియేషన్ అథ్లెటిక్స్‌లో, రన్నింగ్, షాట్‌పుట్ పోటీలలో విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచారని ఆమె తెలిపారు. షాట్‌పుట్‌లో జిల్లాస్థాయి ప్రథమ స్థానంలో ప్రణీత్‌రాజ్ గోల్డ్‌మెడల్ సాధించారని, 100మీటర్ల రన్నింగ్‌లో ద్వితీయ స్థానంలో శశివర్ధన్ సిల్వర్‌మెడల్ సాధించారని, 100మీటర్ల రన్నింగ్‌లో రోహిత్ తృతీయస్థానంలో క్యాంసం మెడల్ సాధించారని, 200మీటర్ల రన్నింగ్‌లో రోహిత్ ద్వితీయస్థానంలో సిల్వర్‌మెడల్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను గ్రామప్రత్యేక అధికారి, వ్యవసాయాధికారిణి దేవిక, ప్రధానోపాధ్యాయురాలు సుజాత, కార్యదర్శి రాజేశ్వర్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

విద్యుత్ వినియోగదారులు వివరాలు వెల్లడించాలి

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 8: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి కార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈసాయిలు కోరారు. గురువారం డిచ్‌పల్లి మండలంలోని ముల్లంగి గ్రామంలో గృహజ్యోతి పథకం పై ప్రజలకు అవగహన కల్పించారు.200యూనిట్ల కరెంట్ ఉచిత అమలు కోసం వినియోగదారులు తమ ఆధార్ నంబర్ తో పాటు తెల్లరేషన్ కార్డు వివరా లు ఫోన్ నంబర్‌ను విద్యుత్‌శాఖ అధికారులకు అందజేయాలని కోరారు. గృహజ్యోతి పథకం కోసం సిబ్బందికి గ్రామీణ ప్రజలు సహకరించాలని ఏఈ పేర్కొన్నారు.

సేవలాల్ మహరాజ్ జయంతిని
ప్రభుత్వం అధికారికంగా జరపాలి

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి8: సేవలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు, గిరిజన సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని కలిసి లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు, గిరిజన సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈనెల 15న సేవలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా జరిపి ప్రభుత్వం సెలవును దినంగా ప్రకటించాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా సానుకూలంగా స్పందించారని జగ్గారెడ్డి తెలిపినట్టు లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు, గిరిజన సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు, గిరిజన సంఘాల నాయకులు మోహన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠత రేపిన పీఏసీఎస్
చైర్మన్, వైస్‌చైర్మన్ అవిశ్వాస తీర్మానం

- కోర్టును ఆశ్రయించిన చైర్మన్ గంగారెడ్డి
- ఓటింగ్ జరిగినా.. ఫలితాలు ప్రకటించొద్దని హైకోర్టు ఆదేశాలు

సిరికొండ ఫిబ్రవరి 8: సిరికొండ పీఏసీఎస్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడుపై డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాసం నోటీస్‌పై శుక్రవారం డీసీవో అధ్యక్షతన జరిగే సమావేశంలో ఓటింగ్ జరుగబోతుంది. పీఏసీఎస్ అధ్యక్షుడు మైలారం గంగారెడ్డి,ఉపాధ్యక్షుడు అయితే ఫిలిఫ్ మెజారీటీ డైరెక్టర్ల విశ్వాసాన్ని కోల్పోయినందున తాము అవిశ్వాస పెడుతున్నట్లు డైరెక్టర్లు డీసీవోకు జనవరి 12న నోటీస్ ఇచ్చారు. ఈ నోటీస్‌పై శుక్రవారం ఎన్నికల జరగుతుందని సహకార శాఖ అధికారులు డైరెక్టర్లందరికి నోటీసలు జారీ చేశారు. అవిశ్వాసంపై మండలంలో తీవ్ర ఉత్కంఠత రేపుతుంది.అవిశ్వాసం వీగిపోతుందా లేక నెగ్గుతుందా అని రైతులు, వివిధ రాజకీయ పార్టీల్లో చర్చోప చర్చలు జరుగుతున్నాయి.క్యాంపుకు వెళ్లిన డైరెక్టర్లతో తీర్మాణానికి మద్దతు ఇచ్చేవారు ఎంతమంది, వ్యతిరేకంగా ఓటే సే వారెవరున్నారని పలు ప్రశ్నలు రేకెత్తిస్తోంది. క్యాంపునకువెళ్లే ముందు డైరెక్టర్లతో విందులు ,వినోదాలు జరిగినట్లు సమాచారం. క్యాంపునకు వెళ్లిన పదిమందిలో ఇద్దరు జారుకుంటే మాత్రం అవిశ్వాసం వీగిపోయినట్లు అవుతోందని సమాచారం.పది మంది డైరెక్టర్లు క్యాంపుకు తరలి వెళ్లగా, అధ్యక్షుడు మైలారం గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు అయితే ఫిలిఫ్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు అవిశ్వాసంపై ఓటింగ్ జరుపుకోవచ్చ కాని ఫలితాలు మాత్రం వెల్లడించవద్దని సహకార శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ నెల 15 లోపు హైకోర్టు డివిజన్ బెంచీకి అప్పీల్ చేసుకోవాలని కోర్టు సూచించినట్లు అధ్యక్షుడు గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు ఫిలిఫ్ తెలిపారు. డైరెక్టర్లు ఆరోపణ ఏమాత్రం సమంజసంగా లేదని తాము కోర్టును ఆశ్రయించమని వారు చెప్పారు. ఏది ఏమైనా శుక్రవారం జరిగే అవిశ్వాస తీర్మానంపై తీవ్ర ఉత్కంఠత నెలకొన్నది.

పాఠశాల ఫర్నిచర్ ధ్వంసం



పాఠశాలలో ఫర్నిచర్‌ను ధ్వంసం చేసిన దృశ్యాలు

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 8: కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా శ్రీ చైతన్య పాఠశాల కొనసాగుతున్నా విద్యాశాఖాధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు అన్నారు. గురువారం శ్రీ చైతన్య పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా 8, 9వ తరగతులను కొనసాగిస్తుండడంతో మండిపడ్డ విద్యార్థి సంఘనాయకులు పాఠశాలలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఎంఈవో ఎల్లయ్య అనుమతులు లేవంటూ పాఠశాల తరగతి గదులను సీజ్ చేశారని రెండు రోజుల వ్యవధిలోనే మళ్లీ పాఠశాల యాజమాన్యం తిరిగి అదే తరగతి గదులలో క్లాసులు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈరకంగా ప్రైవేట్ పాఠ శాలలకు విద్యాశాఖాధికారులు మద్దతు పలుకుతూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని విద్యాశాఖ అధికారుల తీరుతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. వెంటనే సదరు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు ఆజాద్, సందీప్, అరుణ్, విఠల్, సురేష్, బుల్లెట్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

● 7నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం ● రెండో రోజు కూడా కొనసాగిన పారిశుధ్య కార్యక్రమాలు ● పాల్గొన్న ఉన్నతాధికారులు, గ్రామస్థులు



ధర్మారంలో పారిశుధ్యవారోత్సవాల వివరాలను ఎంపీడీవో తో తెలుసుకుంటున్న స్పెషల్ ఆఫీసర్



ముప్కాల్‌లో పారిశుధ్యం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, ఎంపీటీసీలు

మాక్లూర్, ఫిబ్రవరి8: గ్రామీణ ప్రాంతాలలో నివాసించే ప్రతీఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యవంతులుగాజీవిస్తారని జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. గురువారం మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఎంపీటీసీ క్రాంతి, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని పలు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం రెండవ రోజైన గురువారం కొనసాగింది. ఈ నెల 7నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం కొనసాగుతుండగా రెండో రోజైన గురువారం గ్రామాలలో మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు రోడ్ల పక్కన ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను తొలగించారు. కోస్లీ, అబాప్పూర్(ఎం), నవీపేటలలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి యోహన్, ఎంపీడీవో సయ్యద్ సాజిద్‌అలీ, ఎంపీవో రామకృష్ణ, ఏవో సురేష్ గౌడ్, తదితరులున్నారు.

డిచ్‌పల్లి:ధర్మారం(బి)పంచాయతీ పరిధిలో చేపట్టిన పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గురువారం పంచాయతీ పరిధిలో చేపట్టిన పనుల ను మండల ప్రత్యేక అధికారి రాజేందర్,ఎంపీడీవో గోపిబాబు కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా స్పెషల్‌ఆఫీసర్ మాట్లాడుతూ..రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వారోత్సవాలను అన్ని గ్రామాల్లో సక్రమంగా నిర్వహించుకోవాలనిసూచించారు.గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పారి శుధ్య వారోత్సవాలపై శ్రద్ధ చూలన్నారు.గ్రామాల్లో పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్ప వని హెచ్చరించారు. ఈకార్యక్రమంలోజీపీఈవో రాజలింగం, సిబ్బంది పాల్గొన్నారు.

రుద్రూరు: ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలలో భాగంగా రుద్రూరు మండల కేంద్రంతో పాటు పలు ప్రాంతాలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గురువారం పారిశుధ్య కార్మికులు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ పారిశుధ్య వారోత్సవాలు ఈనెల 15వ తేది వరకు కొనసాగుతాయని గ్రామపంచాయితీల ప్రత్యేక అధికారులు పేర్కొంటున్నారు

ముప్కాల్: పల్లెలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలంటు పంచాయ తీకార్యదర్శులకు గురువారం ముప్కాల్ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో దామోదర్ ఆదేశించారు. ఈనెల 15 తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో ప్రత్యేక శ్రద్ద వహించి గ్రామాలను పరిశుభ్రంగా పర్య వేక్షించాలని సూచించారు. ముప్కాల్ మండల కేంద్రంలో సర్పంచ్ పదవీకాలం ముగియడంతో ముప్కాల్ ప్రత్యేక అధికారి డాక్టర్ వి.జగన్నాథచారి, ముప్కాల్ ఎస్సై బాస్కరచారిలు ముప్కాల్ పాత జాతీయరహదారిపై ఉన్న చెత్తను శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మవెంకట్‌రెడ్డి,ఎంపీటీసీలు నాయకుడు పద్మ, కోఆప్షన్ సభ్యుడు మునీరోద్దిన్, పంచాయతీ సెక్రెటరీ, అంగన్‌వాడిలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

రెంజల్: మండలంలోని కూనేపల్లి గ్రామంలో పారిశుధ్య పనుల ప్రత్యేక వారోత్సవాలలో భాగంగా గురువారం మురికి కాలువలు శుభ్రం చేశారు. నీటి నిల్వలు లేకుండా దోమల నివారణ, ఇంకుడు గుంతల ఏర్పాటు చేసుకుని సరైన సౌకర్యాలకు ప్రాధాన్యత కల్పించాలని వివరించినట్లు ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలిపారు. ప్రత్యేక వారోత్సవాలలో భాగంగా గ్రామంలోని వాడవాడలా మురికి కాలువలు శుభ్రం చేసి అవగాహన కల్పించినట్లు ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో బీజేపీ గావ్‌చలో అభియాన్



గడ్కోల్‌లో ప్రజలతో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి

పెద్దబజార్,ఫిబ్రవరి 8 :నిజామాబాద్ కంఠేశ్వర్ మండల్ 34డివిజన్ మిర్చికాంపౌండ్,మార్వాడీదేవి రోడ్డులో బీజేపీగావ్‌చలో అభియాన్ కార్య క్రమాన్ని గురువారం నిర్వహించినట్లు బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్రఅధ్యక్షుడు పెద్దోళ్ల గంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య కేం ద్రం మహాజన వాడ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు, నాయకులకు,ఉద్యోగు లను, కులబాంధవులను, రైతుల ను, మహిళలను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దోళ్ల గంగా రెడ్డిని డివిజన్ నాయకులుసన్మానించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రోషన్‌లాల్ బోరా ప్రతాప్,శ్రీధర్,మధుబాబు,కళ్యాణ్‌బాబు పాల్గొన్నారు.

సిరికొండ: గత పదేళ్లుగా నరేంద్రమోదీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పల్లెకు పోదాం పదండి కార్యక్రమంలో భాగంగా గురువారం సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో బీజేపీ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. రాత్రిగడ్కోల్ గ్రామంలో పల్లెనిద్ర చేసిన దినేష్ ఉదయం లేచి ఇంటింటికి, హోటళ్ల వద్ద ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలను కలిసి ప్రభుత్వ పథకాలను వివరించారు.నరేంద్రమోదీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరు చేసిన నిధులతోనే గ్రామాల్లో వైకుంఠధామాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు సిమెంటు రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. నిరుద్యోగుల కోసం ముద్ర రుణాలు ఇవ్వడం జరగుతుందన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ వీధి దీపాలను కూడ కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్‌ను అగ్రగామిగా నిలుపుతున్న ఘనత ప్రధాని నరేంద్రమోదీదని ఆయన ప్రజలకు వివరించారు. మూడో సారి కూడ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే మోదీని చూసి ఆయన చేపట్టిన అభివృద్ధి సంక్షే మ పథకాలను చూసి పార్లమెంట సభ్యులుగా బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని దినేష్ కులాచారి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి రుమాండ్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, రామస్వామి,కొండయ్య, భాస్కర్, శంకర్, సతీష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కోస్లీ, పొతంగల్‌లలో గావ్ ఛలో ఘర్ ఛలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. కోస్లీలో జరిగిన కార్యక్రమంలో శ్రీకాంత్, యోగేష్, కృష్ణ, నర్సింలు, రాహుల్ పాల్గొనగా పొతంగల్‌లో రాజశేఖర్, ఆనంద్, రాజేందర్, ఖుషి పండిత్ తదితరులున్నారు.

డిచ్‌పల్లి: భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గావ్‌చలో అభియాన్ పల్లెకు పోదాం కార్యక్రమాన్ని డిచ్‌పల్లి మండలం లోని సుద్దపల్లి గ్రామంలో నిజామాబాద్ ఫ్లోర్‌లీడర్ స్రవంతిరెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో 51శాతం ఓట్లు సాధించేలా ప్రతీ కార్య కర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా కార్యదర్శి సతీశ్‌రెడ్డి, భూషన్, ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ మహేందర్‌గౌడ్, వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

'బిచ్చగాడు అనే పదాన్ని వెనక్కి తీసుకోవాలి'

- ఎమ్మెల్యే స్థాయి నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు భావ్యం కాదు ?
- బీఆర్ఎస్ హయాంలో అంతా అవినీతి మయం
- అవినీతిని నిరూపిస్తాం.. ఓపెన్ ఛాలెంజ్‌కు సిద్ధమా....
- మాజీ జడ్పీటీసీ నార్ల రత్నకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బాన్సువాడటౌన్, ఫిబ్రవరి 8: బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన ఏనుగు రవీందర్‌రెడ్డి బిచ్చగాడు అని డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి మాట్లాడటం భావ్యం కాదని , ఆ పదాన్ని వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు , మాజీ జడ్పీటీసీ నార్ల రత్నకుమార్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నాయకులు , కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏనుగు రవీందర్‌రెడ్డి బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకే కృషి చేస్తున్నాడన్నారు. ఏనుగు పేరులోనే కాదు , బలంలో కూడా ఏనుగంత శక్తి కలవాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి చేసి ప్రజల్లోకి వెళతుందని , బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ సత్తా చూపిస్తామని, రాబోయే పార్లమెంటు ఎన్నికలలో జహీరాబాద్ పార్లమెంటు స్థానంలో విజయఢంకా మోగిస్తామన్నారు. ప్రోటోకాల్ గురించి మాట్లాడే వారు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. బీఆర్ఎస్ హయాం అంతా అవినీతి మయంగా మారిందని , అవినీతిని నిరూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. కాంగ్రెస్ ప్రజల కోసం పనిచేస్తే , బీఆర్ఎస్ ప్రభుత్వం నాయకుల కోసం పనిచేసిందని ఘాటుగా విమర్శించారు. ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వారిపై ఉన్న కేసులను ఎత్తివేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో బాన్సువాడ నుంచి 6గురు బీఆర్ఎస్ నాయకులే ఉన్నారన్నారు. ఈ సమావేశంలో పట్టణాధ్యక్షుడు మాసాని శేఖర్‌రెడ్డి, హన్మాండ్లు, నార్ల సురేష్,అప్రోజ్, నాగరాజు, నార్ల రాఘవేందర్, అన్వర్, నసీం, శ్రీనివాస్, గంగాధర్, అక్బర్ తదితరులున్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మోపాల్,ఫిబ్రవరి 8:గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం మోపాల్ ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. గత కొన్ని ఏళ్లుగా చాలిచాలని వేతనాలతో కార్మికులు పని చేస్తున్నారని వారు తెలిపారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26వేలు రూపాయలు ఇవ్వడంతో పాలు పర్మినెంట్ చేయాలని తెలంగాణా ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న డిమాండ్ చేశారు. కార్మికులందరికి పీఎఫ్, ఈఎస్ఐ అమలు అయ్యే విధంగా చూడాలని కోరారు. జీవో-51ని వెంటనే రద్దు చేయాలని కార్మికులకు భీమా వసతిని కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటికేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సాయగౌడ్, గంగామల్లు, కార్మికులు గోసంగిరాములు, లక్ష్మణ్, సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


చిన్నకొడప్‌గల్ సహకార సంఘంలో అవిశ్వాస తీర్మానం



అవిశ్వాస వినతిని జిల్లా అధికారికి అందజేస్తున్న డైరెక్టర్‌లు

పిట్లం,ఫిబ్రవరి 8: పిట్లం మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామ సహకార సంఘం చైర్మన్ నారాయణరెడ్డి,వైస్‌చైర్మన్ సాయాగౌడ్‌పై అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధం చేశారు. మరో ఏడాది కాలం పాటు చైర్మన్ పదవీకాలం ఉన్నప్పటికీ ప్రభుత్వం మారడంతో సహకారసంఘం పాలకవర్గంలోని కొందరు డైరెక్టర్‌లు ప్రస్తుతం ఉన్న చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా పలువురు డైరెక్టర్‌లు జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా సహకారశాఖ అధికారి శ్రీనివాస్‌రావును కలిసి చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాన పత్రాలను అందించారు. చిన్నకొడప్‌గల్ పీఏసీఎస్‌లో మొత్తం 13 మంది డైరెక్టర్‌లు ఉన్నారు. నాలుగు సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన నారాయణరెడ్డి చైర్మన్‌గా కొనసాగు తున్నారు.వైస్ చైర్మన్‌గా సాయాగౌడ్ కొనసాగుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సొసైటీలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు డైరెక్టర్‌లు చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా మెజార్టీ డైరెక్టర్‌లైన 9 మంది చైర్మన్‌పై అవిశ్వాసం పెడుతూ తీర్మానం చేశారు. ఈ తీర్మానపత్రాలను జిల్లా సహకారశాఖ అధికారికి అందజేశారు. త్వరలోనే నూతన చైర్మన్‌ను ఎన్నుకొనున్నారని పీఏసీఎస్ పాలకవర్గంలో చర్చసాగుతోంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘం పరిధిలో 13 మంది డైరెక్టర్‌లు ఉండగా 9 మందితో కలిసి అవిశ్వాసతీర్మానాన్ని జిల్లా అధికారికి అందించామని తెలిపారు.

రాష్ట్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం ఏబీవీపీ నాయకులు

కామారెడ్డిటౌన్,ఫిబ్రవరి 8: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పట్టణ కార్యదర్శి చరణ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారు తున్న ఆడబిడ్డలపైన జరిగే అఘాయిత్యాలు మాత్రం మారడం లేదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్‌సీ బాలికల సంక్షేమ వసతి గృహంలో పదోతరగతి విద్యార్థినులు, ఒకే గదిలో ఉంటున్న భవ్యశ్రీ,వైష్ణవి శనివారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని వీరి మరణానికి కారణమైన వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని అన్నారు.నిందితుడు ఆటోడ్రైవర్ ఆంజనేయులును అదుపులోకి తీసుకొని చట్టపరమైనశిక్ష వేయాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆపదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్ కన్వీనర్ ఖలీల్,రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు ప్రత్యూష, రోహిత్,నవీన్,మానస,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగిపై కేసు

ఖిల్లా, ఫిబ్రవరి 8: తప్పుడు కులధ్రువీకరణ పత్రం (ఎస్‌సి రిజర్వేషన్)ను ఉపయోగించుకుని ఆర్టీసీలో కండక్టర్‌గా ఉద్యోగం పొందిన వ్యక్తిపై 1వ పట్టణ పోలీసులు కేసు నమోదుచేసినట్లు ఎస్‌హెచ్‌వో డి విజయ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. చంద్రశేఖర్ అనే వ్యక్తి 1983లో ఎస్‌సి రిజర్వేషన్ కోటా కింద బస్సు కండెక్టర్ ఉద్యోగం పొందాడు. ఉద్యోగ సమయంలో ఎస్‌సి రిజర్వేషన్ సర్టిఫికేట్‌ను జతపరిచాడు. తొలుత కండెక్టర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించి ఏడీసీగా పదవులు పొంది ఈటీవల పదవీ విరమణ కూడా చేశాడు. అయితే చంద్రశేఖర్ కుల ధ్రువీకరణపై కొందరు ఫిర్యాదుచేశారు. డిపో మేనేజర్ విచారణ జరిపి చంద్రశేకర్‌పై నిజామాబాద్ 1వ పట్టణ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆయన ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్‌హెచ్‌వో విజయ్ తెలిపారు.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక క్యాంపు పెట్టాలి

పెద్దబజార్, ఫిబ్రవరి 8 :సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక క్యాంపులు పెట్టాలని ఐద్వా మహిళ కార్యదర్శి సుజాత అన్నారు. నగరంలోని దుబ్బా బైపాస్ వద్ద గురువారం సీపీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛందంగా ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందజేశారు. ప్రతి నెల కొకసారి ప్రత్యేకమైన క్యాంపులు ఏర్పాటు చేస్తామని ఆమె అన్నారు. ప్రాజెక్టు మేనేజర్ మోహిమ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

నేడే త్రీహిల్స్ అన్నపూర్ణేశ్వరీ జాతర

సిరికొండ ఫిబ్రవరి 8: మండలంలోని పెద్దవాల్గోట్ సమీపాన గల త్రీహిల్స్ అన్నాపూర్ణేశ్వరి జాతర శుక్రవారం జరుగుతుంది. గురువారం పెద్దవాల్గోట్ గ్రామంలో అన్నాపూర్ణేశ్వరీ దేవీ ఉత్సవ విగ్రహాన్ని భక్తులు, ఆలాయ కమిటీ సభ్యులు పల్లకీలో అలంకరించి అన్నపూర్ణేశ్వరీ దేవిని ప్రభాత్ భేరీ నిర్వహించారు భక్తుల దర్శనార్థం గ్రామలంలో భజనలు చేస్తూ ప్రజల వద్దకు దేవీని తీసుకెళ్లారు. భక్తులు సాహిత్యాన్ని , కానుకలను సమర్పించుకున్నారు.ఆంజనేయ, కుమారస్వామి ఆలాయాల వద్ద యజ్ఞం నిర్వహించారు. దేవీని సాయంత్రం త్రీహిల్స్ కొండపైకి దప్పుల చప్పుళ్ల మధ్య పల్లకీలో తరలించారు. శుక్రవారం ఉదయం నుంచి కొండపై యజ్ఞం నిర్వహించడం జరుగుతోందని ఆలాయల కమిటీ సభ్యులు తెలిపారు. పాటు భక్తులు దేవీని దర్శించుకుని మొక్కులను ముట్టజెప్పుకుంటారు. సాయంత్రం భక్తుల ఆనందోత్సవాల మధ్య రథోత్సవం జరుగుతుంది. ఉదయం నుంచి జాతరకు వచ్చే భక్తుల కోసం అన్నసత్రం ఏర్పాటు చేశారు.

సైబర్ నేరాలపై
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ధర్పల్లి, ఫిబ్రవరి9: సైబర్ నేరాలపై మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వంశీకృష్ణరెడ్డి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్‌నేరాలకు గురికాకుండా ఉండాలని, జాగ్రత్తలను పాటించాలని సూచించారు. లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలని, కస్టమర్‌కేర్ నెంబర్‌లను గూగుల్‌లో అస్సలు వేతకవద్దని, ఆయా సంస్థల అధికార వైబ్‌సైట్ నుంచి మాత్రమే కస్టమార్ కేర్ నెంబర్‌లను తెలుసుకోవాలని, అపరిచిత నెంబర్‌లు, ఫెస్‌బుక్ ద్వారా వీడియో కాల్స్‌కు స్పందించవద్దన్నారు. లాటరీ అఫర్‌లు అంటు మెసెజ్‌లను నమ్మవద్దని సూచించారు. వెబ్‌సైట్ అందించే ప్రకటనలను నమ్మవద్దని, వారు ఇచ్చే మోసపూరిత అఫర్‌లకు, ఓఎల్ఎస్, 99ఎకర్స్, మాజిక్‌బ్రిక్ లాంటి ఆర్మీసోల్జర్‌లు ఆఫీసర్‌లు అంటు ఎవరైనా సంప్రదిస్తే నమ్మి మోసపోవద్దన్నారు. ఈజీ రీటర్న్, కమిషన్ బెస్‌లలో పెట్టుబడులు పెట్టవద్దని సూచించారు. ఫాస్‌వార్డ్, ఓటిపి లాంటి పిన్ వివరాలను ఎట్టిపరిస్థితులకు ఎవరికి తెలియజేవద్దన్నారు. లాటరి తగిలిందంటు ఎవరు మెసెజ్ చేసిన, మెయిల్ పంపించిన నమ్మి ఓపెన్ చేయవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930నెంబర్‌లకు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

మహాలక్ష్మీకాలనీ నూతన కార్యవర్గం

ఆర్మూర్‌టౌన్ , ఫిబ్రవరి8: ఆర్మూర్ పట్టణ శివారులోని పెర్కిట్‌లోని మహాలక్ష్మీకాలనీ నూతన కార్య వరాన్ని గురువారం ఎన్నుకున్నారు. మహాలక్ష్మీకాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా బాలెరావు గణేష్, ఉపాధ్యక్షునిగా ఇందూర్ విజయ్‌కుమార్, కార్యదర్శిగా గూడ్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా కర్తన్ నవీన్, కోశాధికారిగా తాటికొండ కిషన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా 5వార్డు కౌన్సిలర్ బండారి ప్రసాద్, 4వార్డు కౌన్సిలర్ పాలెపు రాజును కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, దయాకర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి,జనవరి 8: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గురుకుల విద్యాసంస్థల్లో 2024-25 విద్యాసంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 11న ప్రవేశపరీక్ష ఉందని విద్యార్థులు సకాలంలో హాజరుకాలని ప్రిన్సిపాల్ సంగీత సూచించారు.

10న ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కోసం జాబ్‌మేళా

నిజామాబాద్‌అర్బన్,ఫిబ్రవరి 8:జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కోసం ఈనెల 10వ తేదిన జిల్లా ఉపాధి కార్యాలయం లో ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రెడిట్‌యాక్సస్ గ్రామీణ లిమిటెడ్ నియమకాలు ఉద్యోగాలు, ట్రైనీ కేంద్రం మేనేజర్ పోస్టులు ఉన్నాయని ఇంటర్,డిగ్రీ విద్యార్హత కలిగి18నుంచి 30సంవత్సరాల మధ్యవయసు కలిగిన వారు 10వ తేది ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకుజిల్లా కేంద్రంలోని శివాజీనగర్‌లో గల ఉపాధికల్పన కార్యాలయంలో హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 9581768413నంబర్‌ను సంప్రదించాలన్నారు.

హైర్‌బస్ డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



ఏఐటీసీయూలో చేరిన వారికి సన్మానిస్తున్న దృశ్యం

పెద్దబజార్, ఫిబ్రవరి 8 :ఆర్టీసీ హైర్‌బస్ డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఓమయ్య అన్నారు. నగరంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం వివిధ డిపోలకు చెందిన హైర్‌బస్సు డ్రైవ ర్లు ఏఐటీయూసీ లో చేరిన వారికి సన్మానించి శాలువకప్పి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ యజమాన్య సంస్థ అయినటువంటి ఆర్టీసీ సంస్థ హైర్‌బస్సు డ్రైవర్లు అడ్డకూలీలకంటే అధ్వానంగా పని చేస్తున్నారని, ఎలాంటి హక్కు లు లేకుండా కనీస వేతనం అమలు కాకుండా పీఎఫ్, ఈఎస్ఐ, భీమా లాంటి చట్టాలు అమలు కాకుండా అధ్వానమైన పరిస్థితుల్లో పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయ కులు శ్రీనివాస్, శివకేశవ్, నవీన్,గంగధర్,అనిల్, గంగాధర్, ప్రశాంత్, రాజేందర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మెస్ చార్జీల అవినీతిపై విచారణ చేపట్టాలి



టీయూ కళాశాల ఎదుట నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 8: తెలంగాణ యూనివర్సిటీలో హాస్టల్ మెస్ చార్జీల విషయంలో జరిగిన అవినీతి అక్రమాలపై యూనివర్సిటీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క. గణేశ్ మాట్లాడుతూ.. గత వారం రోజులుగా మెస్‌బిల్లుల్లో అవినీతి జరిగిందని అధికారులకు తెలిసిన చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.మెస్ బిల్లులు పెంచడం దారుణమన్నారు.నాణ్యమైన భోజనం అందించకుండా అధికచార్జీలు వేయడం సరికాదన్నారు. కుంభకోణంపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రతిని ధులు అశుర్, అనిల్, విష్ణువర్ధన్, రాకేశ్, రాము, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

నవీపేట,ఫిబ్రవరి8: మండలంలోని కోస్లీ పంచాయతీ పరిధిలోని ఫకీరాబాద్‌లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. గురువారం తెల్లవారుజామున రెంజల్ మండలం సాటాపూర్ నుంచి నిర్మల్ జిల్లా బాసరకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఫకీరాబాద్ వద్ద ఇసుక టిప్పర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

రెంజల్: మండలంలోని పేపర్‌మిల్ గ్రామం నుంచి బాసర వైపు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్‌లను తాడ్‌బిలోలిలో పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి తాడ్‌బిలోలి గ్రామ శివారులో ఉదయం వేళలో రెండు ఇసుక టిప్పర్లను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.


ఇసుక టిప్పర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించిన ఎస్సై

వర్సిటీ విద్యార్థుల మెస్‌బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలి

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 8: తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థుల మెస్ బిల్లులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని పీడీఎస్‌యూ టీయూ కార్యదర్శి జయంతి డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకుంటున్న యూనివర్సిటీల్లో మెస్ బిల్లులు అదనపు భారంగా మారుతున్నాయని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీల పెంచి ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పీజీ, ఇంటిగ్రేటెడ్, విద్యార్థులకు నెలకు 3వేలఫెలోషిప్‌లు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న 3,700కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర బడ్జెట్ లో విద్యరంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ నాయకులు రవీందర్, అక్షయ్, ఆకాశ్, రాకేశ్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు గ్లాస్‌ల పంపిణీ

రుద్రూరు, ఫిబ్రవరి 8 : రుద్రూరు జెడ్‌పీహెచ్‌ఎస్ (బాలికల) పాఠశాలలో 10 తరగతి విద్యార్థినులకు సాయంత్రం వేళ ప్రత్యేక తరగతుల దృ ష్ట్యా అల్పాహారం పరీక్షలకు వరకు అందజేయాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి వారు గ్లాస్‌లను, ఒక గ్యాస్ సిలిండర్‌ను దీక్షిత్ గ్యాస్ ఏజెన్సీ ఆదినారాయణలు అందజేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు అల్పాహారం అందించడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి శాంతకుమారి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, దీక్షిత్ గ్యాస్ ఏజెన్సీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పెన్షన్ కష్టాలు

- సదరం శిబిరాలతో తప్పని ఇబ్బందులు
- స్లాట్ బుక్ చేసుకోలేక దివ్యాంగుల ఇబ్బందులు

నిజామాబాద్‌అర్బన్,ఫిబ్రవరి 8: అర్హులైనప్పటికి ప్రభుత్వం నుంచి దివ్యాంగులకు అందవలసిన పెన్షన్ అందడంలేదు. ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ రూ.4వేల16 అందిస్తుండడంతో చాల మంది దివ్యాంగులు పెన్షన్ కోసం చూస్తున్నారు. ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణికి ఇంకా దివ్యాంగులు తమకు పెన్షన్‌లు రావడంలేదని వస్తున్నారంటే ఇంకా జిల్లాలో అర్హులైన దివ్యాంగులు ఎంతో మంది ఉన్నారు. సదరం శిబిరాల ద్వారా అర్హులైన దివ్యాంగులను గుర్తిస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో ఇంకా చాల మంది అర్హులు పెన్షన్ పొందలేక పోతున్నారు. సదరం శిబిరాలపై సరైన అవగాహన, ప్రచారం లేకపోవడంతో అర్హులు సదరం స్లాట్‌లను బుక్ చేసుకోలేక పోతున్నారు. కొందరు అర్హత లేకున్నా డాక్టర్ల ద్వారా ధ్రువీకరణ పత్రాలు పొంది పెన్షన్‌లు పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సదరం క్యాంపుల నిర్వహణలో అనేక లోటుపాట్లు ఉండడం కొందరు దళారులు బాధితుల నుంచి డబ్బులు తీసుకుని అనర్హులకు సదరం సర్టిఫికేట్లు జారీ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో అర్హులైన వారు పెన్షన్లు పొందకపోగా అనర్హులు లబ్ధిపొందుతున్నారు.

● జిల్లాలో 19446మంది దివ్యాంగులు...

జిల్లాలో ఇప్పటి వరకు 19వేల 446మంది దివ్యాంగులు ప్రభుత్వం ద్వారా పెన్షన్‌లు పొందుతున్నారు. ఇంక చాల మంది దివ్యాంగులు అర్హత ఉన్నప్పటికి సదరం సర్టిఫికేట్ లేక పెన్షన్‌ను పొందడం లేదు. దివ్యాంగుల పెన్షన్ పొందేందుకు సదరం సర్టిఫికేట్లు తప్పనిసరి కావడంతో వాటి కోసం దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆన్‌లైన్ ద్వారా సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉండడంతో చాల మందికి వాటిపై అవగాహన లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇది వరకు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిల్లో ప్రతీ శుక్రవారం సదరం శిబిరాలు నిర్వహించి దివ్యాంగులకు సదరం సర్టిఫికేట్లు ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఆస్పత్రిల్లో జరుగుతున్న అక్రమాలను నివారించేందుకు అర్హత కలిగిన దివ్యాంగులు సదరం స్లాట్‌లను బుక్ చేసుకుంటే వారిని పరీశీలించి సదరం సర్టిఫికెట్లను అందజేస్తున్నారు. జిల్లాలో ఈనెల 7నుంచి మార్చి 27వరకు ఆరు సదరం క్యాంపులకు సంబందించిన షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 7,21, 28తేదీల్లో మూడు సార్లు, వచ్చేనెల 13,20,27తేదిల్లో మూడు సార్లు సదరం శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే అర్హులైన 860మంది సదరంస్లాట్‌ను బుక్ చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇంకా చాల మంది దివ్యాంగులు అర్హులు ఉన్నప్పటికి సదరం స్లాట్‌ను బుక్ చేసుకోలేదు.

కాంగ్రెస్, బీజేపీలపై ఇక యుద్ధమే

● మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఆర్మూర్ మాజీఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి8: కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఇక యుద్ధమేనని మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్‌రెడ్డి, జోగు రామన్న అన్నారు. గురు వారం మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లోని ఎంఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ విస్తృ తస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి, జోగురామన్న మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బుద్ధిచెప్పె రోజులు దగ్గరలోనే ఉన్నాయి.కాంగ్రెస్‌నాయకులు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు.హామీల అమలు నెరవేరని పక్షంలో కాంగ్రెస్ నాయకులను, ప్రజాప్రతినిధులను నిలదీస్తామని వారు హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్ని కలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని నరేంద్రమోదీ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ చేతిలో కీలుబొమ్మగా మారాడని అన్నారు. సోనియాగాంధీ జన్మ దినం రోజున రైతులకు రూ.2లక్షల వ్యవసాయ రుణమాఫీ చేస్తామని చెప్పి సీఎం రేవంత్‌రెడ్డి మో సం చేశారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈసందర్భంగా ఇటీవల పదవీ విరమణ చేసిన ఆర్మూర్, నందిపేట, మాక్లూర్ మండలాలకు చెందిన సర్పంచ్‌లను ఎమ్మెల్యే జీవ న్‌రెడ్డి ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్‌మున్న, జడ్పీటీసీ మెట్టు సంతోష్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీని వాస్‌రెడ్డి, పూజ నరేందర్, కౌన్సిలర్‌లు గంగామో హన్‌చక్రు, నాయ కులు మోత్కురి లింగాగౌడ్, నంది పేట ఎంపీపీ సంతోష్ రెడ్డి, సర్పంచ్‌లు లింబారెడ్డి, ఇందూర్ సాయన్న, శ్రీనివాస్‌రెడ్డి, గంజి నర్సయ్య, కల్లెం మోహన్,మధువర్మ, గడ్డంగంగారెడ్డి, సిద్దపల్లి నర్సయ్య, బండమీది గంగాధర్, సవిత గణేష్, మచ్చర్ల సాగర్, పోల సుధాకర్, సుంకరి రవి, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను రద్దు చేయాలి



ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన దృశ్యం

బోధన్ రూరల్, ఫిబ్రవరి 8: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం వాపారులు అక్రమంగా బెల్ట్ షాపులను నడుపుతున్నారని వాటిని వెంటనే రద్దు చేయాలంటూ సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా పార్టీ బోధన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయం ల్లో అందజేశారు . ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ ఇటీవల్ల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక బెల్ట్ షాపులు అన్నింటిని బందు చేస్తున్నామని ప్రకటించాక ప్రజలందరూ ఎంతో సంతోషించారని పేర్కొన్నారు కానీ మన బోధన్ డివిజన్ పరిధిలోని ఎడపల్లి, రెంజల్, నవీపేట్, బోధన్ సాలుర, కోటగిరి, రుద్రూరు, చందూర్, మోస్రా మండలాలతో పాటు గ్రామాలలో పర్మిట్లు లేనటువంటి బెల్టు షాపులను విచ్చలవిడిగా నడుపుతున్నారంటూ ఆరోపించారు. దిని మూలంగా ప్రభుత్వానికి వచ్చేటటువంటి ఆదాయం తగ్గడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని వారి కుటుంబలు ఆర్థికంగా చితికి పోతున్నాయని, తాగుడు వ్యసనానికి బానిసలు అయినవారు కుటుంబంలో గొడవలు పడుతున్నారని పేర్కొన్నారు కావున ఎక్సైజ్ అధికారులు వెంటనే నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న మద్యం బెల్ట్ షాపులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ప్రజలతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, జి. సీతారాం, ప్రగతిశీల మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు నాగమణి, బి.బేగం, లక్ష్మీబాయి, కమల, వరలక్ష్మి సిహెచ్. గంగయ్య, గణపతి, పోశెట్టి, శంకర్, కబీర్ ఖాన్ రాజు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్, రేషన్ కార్డులు ఉంటేనే గృహజ్యోతి పథకం వర్తింపు

● ట్రాన్స్‌కో డీఈఈ ఎం శ్రీనివాస్ రావు


వన్నెల్(కె)లో సర్వే చేస్తున్న విద్యుత్ అధికారులు

నందిపేట, ఫిబ్రవరి8: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలలో భాగంగాగృహజ్యోతి పథకానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డులు ఉంటేనే అర్హులని నిజామాబాద్ డివిజనల్ ఇంజనీర్ ఎం శ్రీనివాస్ రావు తెలిపారు. గురువారం నందిపేట సబ్ సబ్ డివిజనల్ పరిధిలోని ఖుద్వాన్‌పూర్, వన్నెల్(కె), సిద్దాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో గృహజ్యోతి పథకంపై ట్రాన్స్‌కో సిబ్బందికి, విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ట్రాన్స్‌కో డీఈఈ ఎం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గృహజ్యోతి పథకానికి అర్హులుగా ఉండే విద్యుత్ వినియోగదారుల మీటర్ రీడింగ్‌లను ఆయన స్వయంగా పరిశీలించారు. సర్వీస్ నెంబరు, వినియోగదారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నెంబరు, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోగా అధికారులు ఇచ్చిన రశీదు, నెంబరును పరిశీలించారు. 200 యూనిట్ల లోపు కరెంటు బిల్లు వచ్చి, అన్ని రకాల కార్డులు ఉంటే ప్రతీ ఒక్కరు గృహజ్యోతి పథకానికి అర్హులేనని ట్రాన్స్‌కో డీఈఈ ఎం శ్రీనివాస్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో నందిపేట ఏడీఈ ఎం అశోక్, నూతుపల్లి, గొట్టుముక్కుల, మాక్లూర్ సబ్ స్టేషన్ల ఏఈఈలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

క్రమశిక్షణతో కూడిన చదువు విజయానికి సోపానాలు


విజయీభవ కార్యక్రమంలో మాట్లాడుతున్న లాబిశెట్టి మహేష్

సిరికొండ ఫిబ్రవరి 8 : క్రమశిక్షణ తో కూడిన చదువు విజయానికి సోపానాలు అవుతాయని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు లాబిశెట్టి మహేష్ అన్నారు. మండల కేంద్రంలోని పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన విజయీభవ కార్యక్రమంలో భాగంగా ది టానిక్ టాక్ ఫర్ ఫ్లయింగ్ వింగ్స్ పేరణ కార్యక్రమంలో మహేష్ పాల్గొని ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయులు నర్సయ్య అధ్యక్షతన జరిగిన సభలో మహేష్ మాట్లాడుతూ..జీవితంలో ఆటు పోట్లనేవీ సహజమని, గెలుపోటములను తట్టుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో విజ్ఞ మహేందర్,సలవాడి వెంకటేశ్ విద్యార్థులకు పదో పరీక్షల్లో విజయం సాధించడానికి మానసిక స్ఫూర్తిని కలిగించే పలు రకాల సూచనలుచేశారు. కార్యక్రమంలో స్కౌట్స్ గౌడ్స్ రాష్ట్ర కార్యదర్శి సాల్మన్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాంపూర్‌కు చేరని అలీసాగర్ ఎత్తిపోతల సాగునీరు

నవీపేట,ఫిబ్రవరి8: మండలంలోని రాంపూర్ గ్రామానికి అలీసాగర్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన సాగునీరు రావడం లేదని పలువురు రైతులు పేర్కొన్నారు. యాసంగి సాగుకు సంబంధించి గ్రామంలో సుమారు 280ఎకరాల వరిపంటను సాగు చేస్తుండగా అలీసాగర్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన డీ 50/5 ఉప కాలువ ద్వారా గ్రామానికి అలీసాగర్ ఎత్తిపోతల పథకం నుండి నీరు రావాల్సి ఉందని వారు పేర్కొన్నారు. మండలంలోని ఫత్తేనగర్ సమీపంలో సంబంధిత ఉప కాలువ పూడుకపోవడంతో తమ గ్రామానికి సాగునీరు రాకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఈ విషయాన్ని ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి డీ50/5 ఉప కాలువ ద్వారా అలీసాగర్ ఎత్తిపోతల పథకం సాగునీటిని రాంపూర్ గ్రామానికి చేరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరారు.

బెస్ట్‌అవెలబుల్ పాఠశాలల నమోదు కోసం దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్,ఫిబ్రవరి 8: 2024-25విద్యా సంవత్సరానికి గాను బెస్ట్‌అవలబుల్ స్కూల్ స్కీమ్ నందు నూతన పాఠశాలల నమోదు కోసం జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శశికళ ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి నాన్‌రెసిడెన్షియల్ విభాగంలో 102సీట్లు, 5వతరగతి రెసిడెన్షియల్ విభాగంలో 101సీట్లు ఉన్నాయని అర్హత కలిగిన, ఆసక్తి ఉన్నపాఠశాలలు ఈనెల 20 సాయంత్రం 5గంటలలోపు జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్ కులాల శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలన్నారు.

అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలించిన అధికారులు

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి8: ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడి భవనాన్ని గురువారం ప్రత్యేక అధికారి లక్కం ప్రభాకర్, పంచాయతీరాజ్ ఏఈ నితీష్ పరిశీలించారు. గ్రామంలో అసంపూర్తిగా ఉండి నిరూపయోగంగా ఉన్న అంగన్‌వాడి కేంద్రాన్ని ఉపయోగంలోకి తీసుకురావడానికి మరమ్మతులు చేయడానికి ఎంత ఖర్చవుతుందని అంచన వేసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆర్మూర్ జడ్పీటీసీ మెట్టు సంతోష్ భవన మరమ్మతులకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. భవనం పూర్తయితే చిన్నారులకు అంగన్‌వాడి కేంద్రం అందుబాటులోకి వస్తోందని ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాల్ నర్సయ్య, పంచాయతీసిబ్బంది, తదితరులు ఉన్నారు.

కబ్జాకు గురైన భూమిని పరిశీలించిన అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి8: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి శివారులో 44వ జాతీయరహదారి పక్కనే కబ్జాకు గురవుతున్న భూమిని గురువారం అధి కారులు పరిశీలించారు. బుధవారం ఆంధ్రజ్యోతి భూంపట్ కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి అని ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నేషనల్ హైవే అధికారులు, తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ అశోక్‌సింగ్, సర్వే యర్ రాజు భూమిని పరిశీలించారు. భూమికబ్జా విషయమై విచారణ జరుపుతున్నామని ఏడీతో సర్వే చేయించి భూకబ్జాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

ఎస్సారెస్పీ ఉప కాలువలో పడి ఒకరి మృతి

ఏర్గట్ల,ఫిబ్రవరి 8: మండలంలోని ఎస్సారెస్పీ ఉపకాలువలో పడి మండల కేంద్రానికి చెందిన చేపూరి నారాయణ (66) మృతి చెందాడు. స్థానిక ఎస్సై మ చ్చేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నారాయణ కాకతీయ కెనాల్ డి19 ఉపకాలువలో బట్టలు ఉతకడానికి వెళ్లిన క్రమంలో ప్రమాదవ శాత్తు కాలువలో పడి మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి నట్లు ఆయన తెలిపారు.

అమ్మవారి ఆలయానికి రూ.లక్ష విరాళం

ముప్కాల్, ఫిబ్రవరి8: ముప్కాల్ మండల కేంద్రంలోని దూలగుట్ట వద్ద నూతనంగా నిర్మాణం చేపడుతున్న అమ్మ వారి ఆలయానికి గురువారం ముప్కాల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ రూ.లక్ష 16లను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విజయ్, టి.సాయన్న, గంగారాం,ఉన్నారు.



చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.140	రూ.215	రూ. 240
వెన్‌కాబ్(కిలో)	: రూ.145	రూ.220	రూ. 250





బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.64,300	రూ.59,300	రూ.745

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : తేరి బాతోన్‌మే అయిసాఉల్జాదీయా (12.30)
: హనుమాన్ (3.40)
:ఈగల్ (7.20,10.20)

స్క్రీన్-3 :యాత్ర-2 (1.25,4.20,7.15,10.10)

స్క్రీన్-4 :కెమరామెన్ గంగాతో రాంబాబు (12.25)
:తేరి బాతోన్‌మే అయిసాఉల్జాదీయా (3.40,6.50,10.00)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : ఈగల్ (10.30,1.30, 4.30, 7.30, 10.30)

స్క్రీన్-2 : యాత్ర-2 (1.30,,10.35)
:అంబాజీపేటమ్యారేజ్‌బ్యాండ్ (4.35)
:లాల్‌సలామ్ (7.35)

స్క్రీన్-3 : హనుమాన్ (7.25)
:లాల్‌సలామ్ (10.30)



దేవి : హనుమాన్ (11.15, 2.15, 6.15, 9.15)

లలితమహల్: ఈగల్ (11.15, 2.15, 6.15, 9.15)

నటరాజ్: అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్ (11.15, 2.15, 6.15, 9.15)

విజయ్ : లాల్‌సలామ్ (11.15, 6.15,)
:యాత్ర-2 (2.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్